


# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 26 జూలై 2024




## పవన్ కళ్యాణ్ తో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ డైరెక్టర్ సమావేశం



శతఘ్ని న్యూస్: ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారిని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ డైరెక్టర్ (మార్కెటింగ్) శ్రీ వి. సతీష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ బి. అనిల్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. అసెంబ్లీలోని ఉప ముఖ్యమంత్రివారి కార్యాలయంలో ఈ భేటీ జరిగింది. తమ సంస్థ కార్యకలాపాలను ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ అధికారులు వివరించారు. రాష్ట్రంలో సంస్థ కార్యకలాపాల విస్తరణపై చర్చించారు.



## జనసేన కార్యకర్తలకు ప్రమాద భీమా చెక్కులు పంపిణి చేసిన బండారు శ్రీనివాస్





శతఘ్ని న్యూస్: ఆలమూరు మండలంలో ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడిన ఆలమూరు మండలం మడికి గ్రామానికి చెందిన ఉగ్గిన అర్జున్ కు రూ.50,000/-లు, తమ్మన సూర్యచంద్రశేఖర్ కు రూ.47,000/-లు, చొప్పెల్ల చెందిన పల్ల కనకరావు కు రూ.11,000/-లు, అలాగే చెముడులంక గ్రామంలో దొండపాటి దుర్గారావుకి రూ.26,160/-లు చెక్కులను వారివారి ఇళ్ల వద్దకు వెళ్ళి క్రియాశీలక కార్యకర్తలకు వైద్య ఖర్చుల నిమిత్తం జనసేన క్రియాశీలక సభ్యత్వం ద్వారా మెడికల్ ఇన్సూరెన్స్ చెక్కు జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు నియోజకవర్గ ఇంఛార్జ్ బండారు శ్రీనివాస్ గారి ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సూరపురెడ్డి సత్య, నాగిరెడ్డి వెంకటేశ్వరరావు (బాస్), కొత్తపల్లి నగేష్, ఎంపిటీసిలు తమ్మన భాస్కరరావు, జాంపోలు నాగేశ్వరరావు, వుండ్రాజవరపు వెంకన్న సలాది జెపి,పడాల అమ్మిరాజు, వుండమట్ల బాలకృష్ణ, పంపన సురేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు సోము గంగాధరం, పాలూరి అర్జున్, కర్రి గంగరాజు, నాగిరెడ్డి వెంకటరత్నం, నాగిరెడ్డి మహేష్, దంగేటి బాపనయ్య, తోరాటి వెంకన్న, దంగేటి సత్యనారాయణ,మద్దిరెడ్డి బాల, కర్రా నాగశివ, అన్యం దుర్గారావు, పల్ల సాయి, నాగిరెడ్డి సత్యానందం, నాగిరెడ్డి శ్రీను, రాయుడు గోపాలకృష్ణ, తమ్మన గణపతి, తమ్మన శ్రీనివాస్, కర్రి వీరన్న, తమ్మన జాని, కొత్తపల్లి రాంబాబు, ఆకుల శివ, ఉగ్గిన అర్జున్, తమ్మన సూర్యచంద్రశేఖర్, పాలురి సతీష్, వుండ్రాజపు విజయ్ కుమార్, కొత్తపల్లి బుజ్జి, మల్లవరపు రాజు బాబు, కొత్తపల్లి తాతగారి కిట్టయ్య, వుండ్రాజపు పెద్దరాజు, పాలూరి సత్తిబాబు, పడాల వెంట్రావుగారు తదితర నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.


## డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం



### రెండవ వారం

శతఘ్ని న్యూస్: శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి శ్రీమతి వినుత కోటా సూచనలతో ఆంధ్రుల అన్నపూర్ణ శ్రీమతి డొక్కా సీతమ్మ స్ఫూర్తితో శ్రీకాళహస్తి పట్టణం నందు ప్రతి గురువారం మధ్యాహ్నం బస్టాండ్ సెంటర్లో వీరమహిళలు గాయత్రి, శారద, నిర్మల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు.. ఈ గురువారం రెండవ వారం డొక్కా సీతమ్మ గారి అన్నదాన కార్యక్రమం బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసి 250 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి వినుత కోటా పాల్గొన్నారు. కార్యక్రమంలో వీరమహిళలు గాయత్రి, శారద, నిర్మల, లక్ష్మి, రాజ్య లక్ష్మి, నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.






SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
శుక్రవారం, 26 జూలై 2024




# పురుషోత్తపట్నం ఎత్తిపోతల భూ సేకరణ పరిహార సమస్య పరిష్కరిస్తాం!



**రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ వినతికి స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

**భూములు కోల్పోయిన రైతులను ఆదుకుంటామని భరోసా కల్పించిన సీఎం చంద్రబాబు నాయుడు**

**ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రెవిన్యూ మినిస్టర్ అనగాని సత్య ప్రసాద్, ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు లకు వినతి పత్రాలు అందించిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ**

శతఘ్ని న్యూస్: ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్న పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం భూ సేకరణ పరిహార సమస్య పరిష్కరిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు తెలిపారని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ పేర్కొన్నారు. పురుషోత్త పట్నం ఎత్తిపోతల పథకం భూ సేకరణ పరిహార సమస్యను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి బుధవారం తేగా వెనువెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గతంలో రాజానగరం నియోజకవర్గ పర్యటనకు వచ్చిన శ్రీ నారా చంద్రబాబు నాయుడుకి ఈ విషయమై విజ్ఞాపన అందజేశామని, కూటమి ప్రభుత్వం అధికారం రాగానే సమస్యను పరిష్కరిస్తామని చంద్రబాబు గారు ఇచ్చిన హామీ తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి గుర్తు చేయడం జరిగిందని బత్తుల బలరామకృష్ణ వివరించారు. ఈ సమస్య పరిష్కారానికి వెంటనే చొరవ చూపుతామని ముఖ్యమంత్రి తెలిపారన్నారు. పురుషోత్తపట్నం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ వల్ల భూములు కోల్పోయిన రైతుల విషయం గత ప్రభుత్వం పెడ చెవిన పెట్టిందని బత్తుల బలరామకృష్ణ గారు విమర్శించారు. సీతానగరం మండలంలోని పురుషోత్తపట్నం, చిన్నకొండేపూడి, నాగంపల్లి గ్రామాల రైతులు తమ భూముల పరిహారం కోసం ఎప్పటి నుండో ఎదురుచూస్తున్నారన్నారు.. పురుషోత్తపట్నం, చిన్నకొండేపూడి, నాగంపల్లి గ్రామాలకు చెందిన రైతుల నుంచి భూమిని సేకరించారని ఎమ్మెల్యే బలరామకృష్ణ గారు మీడియాకు వివరించారు. ప్రస్తుతం 93 మంది రైతులకు పరిహారం విషయం పెండింగ్ ఉందన్నారు. ఈ విషయం ఈ ప్రాంత పర్యటనకు వచ్చినప్పుడు రైతులు, కూటమి నాయకులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తేగా తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ విషయం పరిష్కరిస్తామని నాడు చంద్రబాబు గారు హామీ ఇచ్చారన్నారు. ఇదే విషయం వారి దృష్టికి తేగా తప్పనిసరిగా ఈ సమస్యను పరిష్కరిస్తామని తెలిపారని రాజానగరం శాసన సభ్యులు బలరామకృష్ణ గారు వివరించారు. పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం రైతుల భూములకు నష్టపరిహారం సమస్యను ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారికి, రెవెన్యూ మినిస్టర్ శ్రీ అనగాని సత్యప్రసాద్ గారికి, నీటివనరుల అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ నిమ్మల రామా నాయుడు గారికి మరియు సంబంధిత శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీలకు అందజేసినట్లు బత్తుల బలరామకృష్ణ తెలిపారు. ఈ సమస్య పరిష్కారానికి సంతృప్తికరమైన హామీ ఇచ్చినందుకు వారందరికీ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

## నాల్గవ రోజు అసెంబ్లీ సమావేశాల ముఖ్యాంశాలు




శతఘ్ని న్యూస్: గత ప్రభుత్వ హయంలో మన రాష్ట్రం, గంజాయి, బ్లేడ్ బ్యాచ్, రౌడీయిజం, దొంగతనాలు, ఆన్లైన్ లోన్ యాప్స్ మోసాలు, క్రికెట్ బెట్టింగులు, దేవాలయాలపై దాడులు, మహిళల మిస్సింగ్ కేసులు పెరిగిపోయి అసాంఘిక కార్యక్రమాలుకు అడ్డగా మారిందని రాజనగరం నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తెలియజేసారు. ముఖ్యంగా.. స్కూల్స్, కాలేజీలు, యూనివర్సటీలుతో సహా అన్నిచోట్ల గంజాయి అమ్మేవాళ్ళు ఉన్నారు. పారసిటమాల్ టాబ్లెట్లు, బిస్కెట్లు, చాక్లెట్లు దొరకని చోట కుడా... గంజాయి దొరుకుతుంది. యువత బానిసలుగా మారి భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారు. గత ప్రభుత్వం హయాంలో రాజానగరం నియోజకవర్గాన్ని బ్లేడ్ బ్యాచ్లు అడ్డగా చేసుకుని భూ కబ్జాలు, స్థల కబ్జాలు, రౌడీయిజం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం జరిగింది. మన ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఎన్నికల క్యాంపైనింగ్ సమయంలో కోరుకొండ మీటింగ్ కి వచ్చినప్పుడు సుమారు 500 మంది ఒక బ్యాచ్ గా మెయిన్ రోడ్డు మీద కాపుకాసి మీటింగుకు వచ్చిన వారిపై పోలీసులు సమక్షంలో దాడులు చేయడం జరిగింది. మన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా... రాజనగరం నియోజకవర్గంలో బొబ్బిల్లంక, కోటి అనే గ్రామాల్లో రెండు చోట్ల బ్లేడ్ బ్యాచ్ దాడులు జరిగినవి. ఇళ్ళల్లో బంగారాలు, డబ్బులు, ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు ట్రాన్స్ఫార్మర్ లు, పొలాల్లో రైతులకు చెందిన మోటార్లు, లిఫ్ట్ ఇరిగేషన్ కు చెందిన మోటార్లు, ఇలా రకరకాల దొంగతనాలు జరుగుతున్నాయి. ఆన్లైన్ లోన్ యాప్స్ ద్వారా యువతను ప్రలోభ పెట్టి అప్పులు ఇచ్చి భయంకరమైన వడ్డీలతో చెల్లించమని, చెప్పుకోలేనన్ని వేదింపులకు గురి చేస్తున్న ఆన్లైన్ లోన్ యాప్స్ వల్ల యువత జీవితాలు నాశనం అయిపోతున్నాయి, కొందరు అయితే ఆత్మ హత్యలకు పాల్పడుతున్నారు. క్రికెట్ బెట్టింగుల వల్ల యువత జీవితాలు నాశనం అవుతున్నాయి. తల్లి తండ్రులు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. రామతీర్థంలో గల రామాలయలో రాములవారి విగ్రహాన్ని ద్వంసం చేయడం. విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి రథం వెండి గుర్రాల దొంగతనం. అంతర్వేది శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి రథం తగలబెట్టడం. ఇటీవల మా రాజానగరం నియోజకవర్గంలో కోరుకొండ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవాలయంలో హుండీ దొంగతనం ఇలాంటివి చాల దొంగతనాలు జరుగుతున్నాయి. గత ప్రభుత్వంలో వేలాది మంది అమ్మాయిలు కనిపించకుండా పోయారు ఇప్పటికీ వారిలో చాలా మంది అమ్మాయిలు ఆచూకీ దొరకనేలేదు. వీటిపై ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోబోతుందని సంబంధిత మంత్రి గారిని అడగడం జరిగింది.

## ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించిన బత్తుల



శతఘ్ని న్యూస్: కూనవరం గ్రామానికి చెందిన తాడిమళ్ల ప్రేమ్ దాస్, పారోజు రాకేష్ యాక్సిడెంట్ లో గాయపడి రాజమండ్రి గాంధీ హాస్పిటల్ నందు చికిత్స చేయించుకుంటున్న విషయం తెలుసుకున్న జనసేన పార్టీ కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి వారిని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.. అనంతరం వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఎన్డీఏ నాయకులు పాల్గొన్నారు.



SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 26 జూలై 2024




## వరద ముంపు గ్రామాలను పరిశీలించిన కలెక్టర్ శాంతి

శతఘ్ని న్యూస్: పి గన్నవరం మండలం, గంటి పెదపూడి గ్రామంలో వరద ప్రభావిత గురైన బూరుగులంక, ఉడిముడి లంక పెదపూడి లంక గ్రామాలను పరిశీలించడానికి వచ్చిన కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ శాంతి అక్కడ ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకుని, వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు వైద్య సిబ్బంది ఎన్డీఏ నాయకులు గిడ్డి ఆనంద్, శ్రీమతి గనిశెట్టి నాగలక్ష్మి, కొమ్ముల శ్రీనివాసరావు, యర్రంశెట్టి సాయిబాబా, బొరుసు సుబ్బరాజు, ఇందుకూరు వీరభద్ర రాజు, మద్దాల నాయుడు, అడ్డగళ్ల సురేష్, ఇందుకూరు రఘువర్మ, బొరుసు మహేష్, జనసేన వీర మహిళలు శ్రీమతి ఏసమ్మ, గాయత్రి, బొరుసు శ్రీరామచంద్రమూర్తి, బొరుసు తాతాజీ పాల్గొన్నారు.



## బొబ్బేపల్లి సురేష్ ఆధ్వర్యంలో క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం



శతఘ్ని న్యూస్: సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు సర్వేపల్లి నియోజకవర్గంలోని ముత్తుకూరు మండలంలో క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగించడం జరిగింది.

జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గారు జనసైనికుల కోసం వారి కుటుంబాలకు రక్షణగా క్రియాశీలక సభ్యత నమోదు కార్యక్రమం జూలై 18 నుంచి 28వ తారీకు వరకు కూడా కొనసాగుతుంది. అందులో భాగంగా ఐదు రోజులు పూర్తికాగా ఇంకా మూడు రోజులు మాత్రమే ఉన్నది. ప్రతి గ్రామ పంచాయతీల్లో జనసేన పార్టీ జెండా మోసే ప్రతి కార్యకర్త కూడా క్రియాశీలక సభ్యత్వం తీసుకొని పార్టీలో భాగస్వాములు అవుతారని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. అదేవిధంగా జెండా మోసే కార్యకర్తలకి వారి కుటుంబాలకి ఒక రక్షణ వలయం లాగా ఈ యొక్క క్రియలకు సభ్యత్వం ఉపయోగపడుతుంది. ప్రమాదవశాత్తు ఏదైనా ప్రాణాపాయం జరిగితే 5,00,000 వరకు కుటుంబాలకి ఇవ్వడంతో పాటు వారి కుటుంబానికి ఎల్లవేళలా పార్టీ అండగా ఉంటుంది అనేటువంటి విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తు పెట్టుకోవాలి. ఏదైనా హాస్పిటల్లో యాక్సిడెంట్లుగా దెబ్బలు తగిలి జాయిన్ అయితే పదివేల నుంచి 50 వేల రూపాయల వరకు కూడా మెడికల్ కి ఖర్చులకి పార్టీ ఇస్తుంది కాబట్టి ఈ యొక్క సదవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకొని పార్టీ ఎదుగుదలకి మీ వంతు మీరు అండగా నిలబడతారని చెప్పి మనస్ఫూర్తిగా కోరుకుంటున్నమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు గుమ్మినేని వాణి భవాని నాయుడు ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం అక్బర్ అశోక్ శ్రీహరి రహమాన్ తదితరులు పాల్గొన్నారు

## చిలుకూరు గ్రామ ప్రధాన సమస్యలు పరిష్కరించండి: జనసేన



శతఘ్ని న్యూస్: ఇబ్రహీంపట్నం మండలం, చిలుకూరు గ్రామ ప్రధాన సామాజిక సమస్యలు పరిష్కరించాలని ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు పోలిశెట్టి తేజ సూచనలు మేరకు స్థానిక చిలుకూరు గ్రామ సర్పంచ్ కి మరియు గ్రామ పంచాయతీ అధికారులకు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన గ్రామ అధ్యక్షులు దొంతమాల జగదీష్, ప్రధాన కార్యదర్శి పూర్ణచంద్రరావు మరియు గ్రామ జనసేన నాయకులు కృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోన తాతారావుని మర్యదపూర్వకంగా కలసిన బోడపాటి శివదత్

శతఘ్ని న్యూస్: మంగళగిరి నుంచి విశాఖపట్నం వెళుతున్న జనసేన పార్టీ పీఏసీ సభ్యులు మరియు గాజువాక ఇంచార్జ్ కోన తాతారావుని దారి మధ్యలో పాయకరావుపేట నియోజకవర్గంలో కలిసిన రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ పలు అంశాలపై చర్చించారు. తాతారావు గారిని కలిసిన వారిలో అనకాపల్లి జిల్లా సంయుక్త కార్యదర్శి అప్పలరాజు, పాము గణేష్, చంద్రరావు, అచ్చారావు, సాయి, నాగరాజు, రాము, చిన్నా, తదితర నాయకులు ఉన్నారు.




## వరద ముంపు బాధితులను పరామర్శించిన జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: వి.ఆర్.పురం మండలం: గత నాలుగు రోజులుగా ముంపులో నే ఉన్న వడ్డిగూడెం గ్రామాన్ని జనసేన పార్టీ వి.ఆర్.పురం మండల నాయకులు నాటు పడవపై వెళ్లి వరద బాధితులను పరామర్శించడం జరిగింది. ముంపుకు గురైన ఇండ్లను పరిశీలించడం జరిగింది. ఈ క్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ మాట్లాడుతూ ఎన్డిఏ కూటమి ప్రభుత్వం, వరద బాధితులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, అవసరమైన నిత్యావసర సరుకులు త్రాగునీరు అందిస్తుందని అలాగే రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవికి ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తున్నామని, ఏ సమస్య వచ్చినా ప్రజలు అధైర్యపడవద్దని మన ఎమ్మెల్యే అండగా ఉన్నారని, జనసేన పార్టీ తరపున ఎప్పుడు మీకు అందుబాటులో ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది. వరద బాధితులు మాట్లాడుతూ నిత్యావసర సరుకులు అందాయని కూటమి ప్రభుత్వం మీద మాకు నమ్మకం ఉందని త్వరగా పోలవరం నిర్వాసితుల సమస్యలు తీర్చాలని కోరడం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ కృషితో మన సమస్యలు త్వరలోనే తీరుతాయని నాయకులు స్పష్టం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కోట్ల రామ్మోహన్ రెడ్డి, మండల కార్యదర్శి బాగుల అంజనరావు, కొత్తూరు శేషు యూత్ నాయకులు ముంజవు సాయిరాం, గూటాల సమ్మరాజు, శ్రీరామ్, పవన్, రమేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కుమారి ప్రీతికకు డాక్టర్ కందుల పట్టు బట్టలు అందజేత




శతఘ్ని న్యూస్: విశాఖ దక్షిణ నియోజకవర్గం: స్థానిక 31వ వార్డు గొల్లలపాలెం ప్రాంతానికి చెందిన పుష్పవతి అయిన అమ్మాయి ప్రీతికకు విశాఖ దక్షిణ నియోజకవర్గ జనసేన నాయకులు, 32 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు పట్టుబట్టలు, స్వీట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ దక్షిణ నియోజకవర్గంలో ఎవరికి ఎటువంటి సమస్య ఉన్న తాను ఆ సమస్యను పరిష్కరించేందుకు ముందు ఉంటానని హామీ ఇచ్చారు. ఇప్పటికే ఒక కార్పొరేటర్ గా అలాగే వ్యక్తిగతంగా కూడా తన సొంత నిధులతో ఎంతోమందికి సహాయం చేసినట్లు వెల్లడించారు. భవిష్యత్తులో కూడా ఈ సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు వాసుపల్లి నరేష్, వర, సూర్య కుమారి, అప్పలరాజు, కిషోర్, సునీల్, ప్రసాద్, కుమారి తదితరులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 26 జూలై 2024




## జనసేన సభ్యత్వంతో పాటు జీవిత బీమా

**చివరి మూడు రోజుల్లో నమోదు చేసుకోండి - జనసేన పార్టీ నేతల పిలుపు**

శతఘ్ని న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం.. తమ జనసేన పార్టీ వ్యవస్థాపకులు పవన్ కళ్యాణ్ నడుంబిగించి... 500 రూపాయలతో జనసేన పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి ఐదు లక్షల ప్రమాద జీవిత బీమా తో పాటు 50 వేల రూపాయల వైద్య ఖర్చులకు అందజేస్తారని తిరుపతి జనసేన పార్టీ ఇంచార్జ్ కిరణ్ రాయల్, రిటైర్డ్ ఎక్సైజ్ సూపర్నెంట్ వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి సుమన్ రాయల్, లు పిలుపునిచ్చారు. తిరుపతి ప్రెస్క్లబ్లో గురువారం మీడియా తో కిరణ్ మాట్లాడుతూ.. కరోనా కష్టకాలంలో సభ్యత్వం చేసుకున్న జనసైనికులకు ఈ జీవిత బీమా ఎంతగానో ఉపయోగపడిందని గతాన్ని గుర్తు చేశారు. ఈ బీమాకు గడువు ఈనెల 28 వరకు కొనసాగుతుందని, చివరి మూడు రోజులే ఉందని తెలియజేశారు. ప్రతి ఏడాదికి ఒకసారి చెల్లించాల్సిన భీమ ను గత ఏడాది తమ అధినేత పవన్ కళ్యాణ్ చెల్లించారని, ఈసారి తొలి తను చెల్లించి జీవిత బీమా సేవలను పొందాలని వారు కోరారు. భవిష్యత్తులో సభ్యత్వం తీసుకున్న వారికి తగిన ప్రాధాన్యత గుర్తింపు ఉంటుందని, జనసేన క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న వారికి భీమాతో సహా, మా పార్టీ కార్యక్రమాలకు సంబంధించిన వివరాలు ప్రతి ఒక్కటి తెలుస్తాయని, తగిన ప్రాధాన్యత కల్పిస్తామని, రానున్న రోజుల్లో జనశ్రేణులకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు దేశంలో సొంత డబ్బును ప్రజల కోసం ఖర్చుపెట్టిన నాయకుడు, పార్టీ లేదన్నారు. ఈ విలేకరుల సమావేశంలో జనసేన నాయకులు.. మనోజ్, హేమంత్, షరీఫ్, పురుషోత్తం, సాయి, రాజేంద్ర, సిద్దు, సాయి దేవ్, భాను తదితరులు పాల్గొన్నారు.



SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శుక్రవారం, 26 జూలై 2024

## జిల్లాలో లక్ష క్రియాశీలక సభ్యత్వాలు లక్ష్యం: గాదె వెంకటేశ్వరరావు



శతఘ్ని న్యూస్: గుంటూరు జిల్లాలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలు లక్షకు పైగా నమోదు కావాలని ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జనసేన జిల్లా లీగల్ సెల్ ఉపాధ్యక్షుడు వెలిదండి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం జిల్లా కోర్టు ఆవరణలో సభ్యత్వ నమోదు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదుకు అన్ని వర్గాల ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని హర్షం వ్యక్తం చేశారు. పార్టీ సిద్ధాంతాలు, పవన్ కల్యాణ్ భావజాలం, నీతీ నిజాయితీ నచ్చి న్యాయవాదులు సైతం పెద్దఎత్తున క్రియాశీలక సభ్యత్వాలు తీసుకోవటం పట్ల గాదె వెంకటేశ్వరరావు సంతోషాన్ని వెలిబుచ్చారు. ఈ సందర్భంగా క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న న్యాయవాదులు మాట్లాడుతూ పవన్ కల్యాణ్ లాంటి మహోన్నతమైన వ్యక్తితో కలిసి నడవటం తమకు ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. ప్రజలకు శరాఘాతంగా వైసీపీ తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేసిన కూటమి ప్రభుత్వానికి న్యాయవాదులందరి తరుపున కృతజ్ఞతలు తెలియచేస్తున్నామన్నారు. కార్యక్రమంలో జనసేన నేతలు కొర్రపాటి నాగేశ్వరరావు, మాణిక్యాలరావు, ఆళ్ళ హరి, నారదాసు ప్రసాద్, శిఖ బాలు, మధులాల్ న్యాయవాదులు సతీష్, చెన్నారావు, సాయి చందు, సుధాకర్, నామాల శ్రీను, శ్రీరాములు, సురేష్, అశోక్, ఈశ్వర్, ప్రేమసాయి, నీలం రామ్మోహన్, కటకంశెట్టి శ్రీను, పీ వెంకటేశ్వరరావు, బీ శ్రీను, సీ హెచ్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏకేయూ మొదటి సెమిస్టర్ లా విభాగం పరీక్షా ఫలితాలు విడుదల!



శతఘ్ని న్యూస్: ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం పరిధిలో ఉన్న రెండు న్యాయ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఇటీవల నిర్వహించిన మొదటి సెమిస్టర్ పరీక్షలకు సంభందించిన ఫలితాలను ఏ.కే.యూ. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తి గురువారం లాంఛనంగా విడుదల చేశారు. ఆయా కళాశాలల నుంచి మూడు సంవత్సరాల లా కోర్సుకు గాను మొత్తం 320 మంది విద్యార్థులు హాజరు కాగా, 69.7 శాతం ఉత్తీర్ణతతో 223 మంది ఉత్తీర్ణులైనారు. ఐదు సంవత్సరాల లా కోర్సుకు సంభందించి మొత్తం 64 మంది విద్యార్థులు పరీక్షలు హాజరు కాగా, 62.5 శాతం ఉత్తీర్ణతతో 40 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనారు. రెండు సంవత్సరాల పి.జీ లా కోర్సుకు సంభందించి మొత్తం 44 మంది విద్యార్థులు హాజరుకాగా, 91శాతం ఉత్తీర్ణతతో 40 మంది పాసైనట్లు ఏకేయూ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ కే.వి.ఎన్.రాజు విలేఖరులకు తెలిపారు. మొదటి సెమిస్టర్ లా విభాగం ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభను చూపిన పలువురు ఇందిరా ప్రియదర్శినిలా కళాశాల విద్యార్థులు యూనివర్శిటీ స్థాయిలో ర్యాంకులను సాధించి తమ కళాశాల కీర్తి ప్రతిష్టలను ఇనుమడింప జేశారు. సోమవారం విడుదలైన లా విభాగం ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను యూనివర్శిటీ ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు, సి.ఈ. డాక్టర్ కే.వి.ఎన్.రాజు తదితరులు హృదయ పూర్వకంగా అభినందనలు తెలిపారు. ఈ ఫలితాల విడుదల కార్యక్రమంలో ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు, యూని వర్శిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.రాజ మోహన్, సి.ఈ. డాక్టర్ కె.వి.ఎన్. రాజు, సి. టి.ఏ.డాక్టర్ జి.సోమ శేఖర, ఏ.సి.టీ.ఏ. డాక్టర్ ఆర్.శ్రీనివాస్, పరీక్షల విభాగం పర్యవేక్షకులు శివరామయ్యతో బాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. మొదటి సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు వి.సి. ప్రొఫెసర్ డి.వి. ఆర్. మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.హరి బాబు, సి.ఈ. డాక్టర్ కె.వి.ఎన్.రాజు తదితరులు హృదయ పూర్వకంగా అభినందనలు తెలిపారు.

## శీతల గంగమ్మ అమ్మవారిని దర్శించుకున్న రాటాల రామయ్య




శతఘ్ని న్యూస్: సిద్ధవటం మండలం, మాధవరం మేజర్ గ్రామపంచాయతీ పార్వతీపురంలో వెలసిన శీతల గంగమ్మ అమ్మవారి తిరుణాల మహోత్సవం సందర్భంగా గురువారం అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాజంపేట నియోజకవర్గం ఇంచార్జ్ సుబ్బమ్మ, జనసేన రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రామయ్య కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సకాలంలో వర్షాలు పడి రైతు పంటలు సిరి సంపదలతో ఉండాలని రైతులకు అధిక దిగుబడి వచ్చే విధంగా అమ్మవారి ఆశీస్సులు ఉండాలని తెలియజేశారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వానికి ఎల్లప్పుడు అమ్మవారి ఆశీస్సులు ఉండాలని తెలియజేశారు.

## కొవ్వూరులో విజయవంతంగా క్రియాశీలక సభ్యత్వ నమోదు మహా యజ్ఞం



శతఘ్ని న్యూస్: కొవ్వూరు నియోజకవర్గం: కొవ్వూరు పట్టణంలోని రెండవ వార్డు నందు వినాయకుడి గుడి వద్ద నిర్వహించిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు మహా యజ్ఞం కార్యక్రమం విజయవంతంగా జనసేన పార్టీ కొవ్వూరు టౌన్ అధ్యక్షులు దేగల రాము ఆధ్వర్యంలో కనీ వినీ ఎరగని స్థాయిలో జరిగింది. ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ సీఎం శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ నాయకత్వం చూసి ప్రజలందరూ క్రియాశీలక సభ్యత్వం చేయించుకోవాలని ముందుకు వస్తున్నారు. కొవ్వూరు పట్టణంలోని యువత అత్యధిక సంఖ్యలో నమోదు చేసుకున్నారు..


ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కొవ్వూరు టౌన్ నాయకులు పోలిశెట్టి శివ, జనసేన పార్టీ సీనియర్ నాయకులు తిరుమల గణపతి, తెలుగుదేశం పార్టీ నాయకులు మహమ్మద్ బహదూర్, వంగా సురేష్, జనసేన పార్టీ కొవ్వూరు టౌన్ వీరవనిత దేగల నిఖిత, దాసరి వెంకటేశ్వరరావు మరియు జనసేన పార్టీ జనసైనికులు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 26 జూలై 2024


## చెరువుల్లో ఆక్రమణలు తొలగించండి



**చెరువుల్లో జారీ చేసిన పొజిషన్ సర్టిఫికెట్లపై దర్యాప్తు చేయించండి**

**లక్ష్మినాయుడు చెరువు, నెల్లి చెరువు, లంకెల చెరువు, బిళ్ళబందల్లో ఆక్రమణలు తొలగించాలి**

**చెరువుల్లో పక్కాభవనాలు నిర్మాణాలు జరుగుతున్న చర్యలు తీసుకోలేదు**

**పార్వతీపురం తాసిల్దారును కోరిన ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి ప్రతినిధులు**

శతఘ్ని న్యూస్: పార్వతీపురంలోని చెరువుల్లో ఆక్రమణలు తొలగించాలని ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు గొర్లి వెంకట రమణారావు, జిల్లా అధ్యక్షులు వంగల దాలి నాయుడు, పార్లమెంటు నియోజకవర్గం అధ్యక్షులు సిగడాం భాస్కరరావు, జిల్లా అధికార ప్రతినిధి రేజేటి దయామణి తదితరులు కోరారు. గురువారం పార్వతీపురం తాసిల్దార్ కే. ఆనంద్ రావును కలిసి వారు పార్వతీపురంలో కబ్జాకు గురైన చెరువుల విషయమై చర్చించారు. పార్వతీపురం లోని నెల్లిచెరువు, లంకెల చెరువు, లక్ష్మీ నాయుడు చెరువు, దేవుడి బంధ, బిళ్ళ బంధ, కొత్తచెరువు, కోదువానిబంధ, సంఘం నాయుడు చెరువు, కామయ్య బంధ, వరహాలు గెడ్డ తదితరవి ఆక్రమణలకు గురయ్యాయన్నారు. తక్షణమే వాటిలో ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఆయా చెరువుల్లో పక్కా భవనాలు నిర్మాణాలు జరుగుతున్న సంబంధిత శాఖలకు చెందిన సిబ్బంది, అధికారులు చర్యలు తీసుకోలేదన్నారు. చెరువుల్లో జారీ చేసిన పొజిషన్ సర్టిఫికెట్ల పై దర్యాప్తు జరిపించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. పార్వతీపురాన్ని జిల్లాగా ప్రకటించాక స్థలాలు ధరలు, పెరగడంతో అక్రమార్కులు ఇష్టానుసారంగా చెరువులను ఆక్రమించారన్నారు. ఆయా చెరువులో ఆక్రమణలు తొలగించి సాగు, తాగునీటికి ఉపకరించే చెరువులను సంరక్షించాలన్నారు. ఈ సందర్భంగా వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ నాయుడు చెరువులో 54 లంకెల చెరువులో 16 ఆక్రమణలను గుర్తించడం జరిగిందన్నారు.నెల్లి చెరువులో ముగ్గురిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. చెరువుల్లో ఆక్రమణలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. చెరువుల్లో అక్రమ నిర్మాణాలను తొలగిస్తామన్నారు. పొజిషన్ సర్టిఫికెట్ల జారీతో పాటు చెరువుల్లో స్థలాల ఆక్రమణల వెనుక తాసిల్దార్ కార్యాలయ అధికారులు, సిబ్బంది హస్తం ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బాలుర వసతి గృహం పరిశీలించిన రాయిపూడి



శతఘ్ని న్యూస్: కృష్ణాజిల్లా, అవనిగడ్డ నియోజకవర్గం, మోపిదేవి మండలం, మోపిదేవి. మోపిదేవి వార్పు దగ్గర ఉన్న బీసీ బాలుర వసతి గృహాన్ని బుధవారం సాయంత్రం జనసేన పార్టీ కృష్ణా జిల్లా అధికార ప్రతినిధి రాయిపూడి వేణుగోపాల్ రావు పరిశీలించడం జరిగింది. ప్రభుత్వం వారు ఇస్తున్న మెనూ మరియు వసతి గృహంలోని సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఇక్కడ ఉన్న పిల్లలతో కలిసి భోజనం చేయడం జరిగింది. ప్రభుత్వం వారు ఇస్తున్న మెనో ప్రకారం పిల్లలకు అందిస్తున్న భోజనం సంతృప్తికరంగా ఉన్నది. అదే విధంగా ఈ వసతి గృహానికి కావలసిన వసతులు పరిశీలించడం జరిగింది. ఇక్కడ ఎక్కువగా అగ్నికుల క్షత్రియులకు సంబంధించిన పిల్లలు ఉన్నారు. వీరందరూ తీర ప్రాంత గ్రామాలకు చెందినవారు. ఈ వసతి గృహమునందు 120 మంది విద్యార్థులు, ఐదో తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుచున్నారు. ప్రధానంగా ఈ వసతి గృహంలో ప్రభుత్వం వారు ఒక నూతన ఇన్వేటరు ఇవ్వటం జరిగింది. త్రీ ఫేస్ కరెంటు అవసరమైనందున ఇంకా ఇంవేటర్కు కనెక్షన్ ఇచ్చి ఉండలేదు. ఇంవేటర్ కనెక్షన్ ఇచ్చినట్లయితే పిల్లలకు కరెంటు ఇబ్బందులు ఉండవు. అదేవిధంగా ఇక్కడ పిల్లలకు డైనింగ్ హాల్ సదుపాయం లేదు. పై అంతస్తులో భోజనం చేస్తున్నారు, వర్షం వస్తే చాలా ఇబ్బందికరమైన పరిస్థితి. కాబట్టి ఈ పై అంతస్తులో ఒక రేకుల షెడ్డు వేయించవలసి ఉన్నది. అదే విధంగా పిల్లలకు బాత్రూములు చాలటం లేదు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల నూతనంగా బాత్రూంలు పని సగం చేసి ఆపివేసినారు. అవి బాగు చేయాల్సిన అవసరం ఉన్నది. అదేవిధంగా వాటర్ ట్యాంకులు పూర్తిగా పాడైపోయి ఉన్నవి వీటిని బాగు చేయించవలసిన అవసరం ఉన్నది. పిల్లలకు కొన్ని చోట్ల ఫ్యాన్లు సరిగా తిరగటం లేదు. ఫ్యాన్లు వేయించవలసిన అవసరం ఉన్నది. అదేవిధంగా ఈ వసతి గృహానికి లైబ్రరీ మరియు పిల్లలు ఆడుకోవడానికి సౌకర్యం కల్పించవలసి ఉన్నది. సదరు విషయాలు నియోజకవర్గ ఎమ్మెల్యే గారైన శ్రీ మండలి బుద్ధ ప్రసాద్ గారి దృష్టికి తీసుకు వెళ్ళటం జరిగింది. ఆయన స్పందించి ఈ సమస్యలన్నీ పరిష్కరించడం జరుగుతుందని చెప్పడం జరిగింది. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన వసతగృహాల్లోని అన్ని సౌకర్యాలు నూతన ప్రభుత్వం నెరవేరుస్తుంది. అదేవిధంగా వసతి గృహం అధికారులు కూడా ఇక్కడ పిల్లలను తమ సొంత పిల్లలుగా భావించి వసతి గృహ సమస్యలను నియోజకవర్గ ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకు రావలసిందిగా ఈ వసతి గృహ అధికారైన లంకేశ్వరావు గారిని కోరడం జరిగింది. ఈ వసతి గృహ అధికారి పిల్లలతో మంచి స్నేహభావంగా ఉండటం చాలా సంతోషించవలసిన విషయం. కావున ఎన్డీఏ కూటమి తరపున అవనిగడ్డ నియోజకవర్గం లోని అన్ని వసతి గృహాల్లో పిల్లలకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించే విషయంలో ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు తెలియచేసి సమస్యలు పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుంది.



## పంచాయతీ రాజ్ డైరెక్టర్ కృష్ణ చైతన్య ను కలిసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



శతఘ్ని న్యూస్: పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పోలవరం నియోజకవర్గ అభివృద్ధి కోసం పంచాయతీ రాజ్ డైరెక్టర్ కృష్ణ చైతన్య ను మర్యాదపూర్వకంగా కలిసి పోలవరం నియోజకవర్గానికి నిధులు అడగటం జరిగింది. అడిగిన వెంటనే 22 కోట్లు పంచాయతీ నిధులు మంజూరు చేయటం జరిగింది. బాలరాజు మీకు ఏది అవసరమైన అభివృద్ధి కోసం మీ వెంట మేము ఉంటామని హామీ ఇవ్వటం జరిగింది. పోలవరానికి మొదటి ప్రయారిటీ ఇస్తాం అని మాటిచ్చారు. ఇటీవల వచ్చిన వరదలకు బాలరాజు చేసిన సేవలను అభినందించారు. 22 కోట్లు పంచాయతీ నిధులు ఇచ్చినటువంటి పంచాయతీ రాజ్ శాఖ మాత్యులు కొణిదల పవన్ కళ్యాణ్ గారికి పోలవరం నియోజకవర్గం తరపున హృదయ పూర్వక కృతజ్ఞతలు.




# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 26 జూలై 2024




## జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న యల్లటూరు శ్రీనివాస రాజు



శతఘ్ని న్యూస్: విజయవాడ పశ్చిమ నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు అజయ్ వర్మ ఆహ్వానం మేరకు గురువారం జనసేన పార్టీ 4వ విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు పాల్గొని నూతన సభ్యులను చేర్పించి, క్రియాశీలక సభ్యత్వం గురించి వారికి వివరించి జనసేన పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు భరోసా కల్పించాలి, వారి కుటుంబానికి ధైర్యం ఇవ్వాలి, వారికి ఏదైనా ప్రమాదం జరిగితే అండగా ఉండాలి అనే ఉద్దేశ్యంతో దేశంలో తొలిసారిగా మన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారని గత ఏడాది కంటే ఈ సారి పెద్ద ఎత్తున రాష్ట్రంలో నమోదు కానున్నవని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలు మరియు వినోద్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ప్రధాన కార్యదర్శి టి.శివశంకర్ ని కలిసిన యల్లటూరు శ్రీనివాస రాజు



శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి టి. శివశంకర్ ని గురువారం వైజాగ్ లో వారి కార్యాలయంలో రాజంపేట పార్లమెంటు జనసేన నేత యల్లటూరు శ్రీనివాసరాజు మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సత్కరించి పూల మొక్కను అందించారు. అనంతరం పార్టీ కార్యక్రమాలు, భవిష్యత్తు కార్యాచరణ మీద ఇరువురు నేతలు చర్చించుకున్నారు.






## ఒగేరువాగు కరకట్టలు ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి : పెంటేల బాలాజీ




**ధ్వంసమైన కరకట్టలను వెంటనే పునర్మించాలి**

**జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో- కన్వీనర్ పెంటేల బాలాజి**

శతఘ్ని న్యూస్: చిలకలూరిపేట: వాగు ముంపు సమస్య శాశ్వత పరిష్కారానికి కరకట్టలు మార్గమని, వీటిని ధ్వంసం చేయడమంటే ముప్పును కొని తెచ్చుకోవడమేనని, వీటిని అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో– కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. గురువారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ.. వాగు పరివాహన ప్రాంతాల్లో వరదలు ముంచేత్తకుండా ప్రభుత్వం కరకట్టలు ఏర్పాటు చేశారని, అయితే చట్టాన్ని పరిరక్షించాల్సిన వార్డు ప్రజాప్రతినిధి భర్త నిర్వాకం వల్ల కరకట్టల మట్టిని తవ్వి కరకట్టలను ధ్వంసం చేయడం వల్ల సమీప ప్రాంత ప్రజలకు ముంపు సమస్య తలెత్తె ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సహజ వనరులను సైతం దోచుకున్న వారు, కరకట్టలను సైతం వదలిపెట్టకకుండా మట్టి తవ్వకాలు జరపటం శోచనీయమన్నారు. వాగు కరకట్టలు కొల్లకొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి చిలకలూరిపేట పట్టణంలోని 27వార్డులో ఓగేరువాగు పరివాహక ప్రాంతంలో వాగులు పొంగకుండా రూ. కోట్లు వెచ్చించి గత 20 సంవత్సరాల కిందట కరకట్టలు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ఈ కరకట్టలు ఏర్పాటు చేయడం వల్ల ఈ పరిసర ప్రాంతాల్లో నివాసం ఉండే ప్రజలకు వాగు ప్రవాహ ఉధృతి పెరిగిన ఎటువంటి సమస్య లేకుండా పోయిందన్నారు. అయితే అధికారులు ఇటీవల సార్వత్రిక ఎన్నికల విధుల్లో బీజీగా ఉన్న సమయంలో వైసీపీకి చెందిన కౌన్సిలర్ భర్త కరకట్టలను ద్వంసం చేసి మట్టి తవ్వకాలు జరిపారని, దీనిపై స్థానిక ప్రజలు అధికారులకు ఫిర్యాదు చేశారని వెల్లడించారు. అధికారులు సైతం క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి కరకట్టల ద్వంసం చేశారన్న అంచనాకు వచ్చారని పేర్కొన్నారు. కరకట్ట బలహీనమైందని, వాగు పొంగితే ఆ ప్రాంత ప్రజలకు ముంపుకు గురయ్యే విషయాన్ని కూడా అధికారులు విచారణలో తేల్చారని వెల్లడించారు. వాగులు పొంగితే ఈ ప్రాంత ప్రజలతో పాటు సమీపాన ఉన్న అవులదొడ్డికి, ముస్లిం విద్యార్ధులు చదువుకొనే మదరసాకు కూడా ప్రమాదం వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల రక్షణకు ఏర్పాటు చేసిన కరకట్టలను కూడా ద్వంసం చేయటం అమానుషమన్నారు. కరకట్టలను ద్వంసం చేసి,మట్టి తవ్వకాలు జరిపిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాలాజి డిమాండ్ చేశారు. ద్వంసమైన కరకట్టలను వెంటనే పునర్మించాలని, వాగు పరివాహక ప్రాంతంలో కరకట్టలపై నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని, కరకట్టల విధ్వంసానికి పాల్పడిన వ్యక్తులు ఏ స్థాయిలో ఉన్నా కఠిన చర్యలు తీసుకోవాలని, బాధ్యులైన వ్యక్తుల నుంచి నష్టపరిహారం వసూలు చేయాలని సూచించారు. వాగు పరివాహక ప్రాంతంలో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నష్టనివారణ చర్యలు తీసుకోవాలని కోరారు.







# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శుక్రవారం, 26 జూలై 2024








శతఘ్ని న్యూస్ వాట్సప్ నంబర్: +91 9440176789